నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 02 జూన్ 2023

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణం రాజంపేట ఫిల్టర్‌బెడ్ సమీపంలో గురువారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. రాజంపేట ఫిల్టర్‌బెడ్ సమీపంలో 35 నుంచి 40 ఏండ్ల మధ్య వయస్సున్న ఓ వ్యక్తి స్పృహ లేకుండా పడి ఉండటాన్ని సంగారెడ్డి రాజంపేటకు చెందిన బట్టల వ్యాపారి చౌటి ప్రభులింగం గమనించారు. వెంటనే 100కి సమాచారం ఇచ్చి.. 108 అంబులెన్స్ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు మృతి చెందినట్టు నిర్ధారించారు. మృతదేహాన్ని అక్కడే మార్చురీలో భద్రపరిచినట్టు సీఐ తెలిపారు. మృతుడు తెలుపు రంగు బనియన్, నలుపు రంగు డ్రాయర్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ వేసుకున్నాడని.. చూడడానికి హిందువు లాగా ఉన్నాడన్నారు. చామన చాయ రంగులో, 5.6 ఎత్తు ఉన్నాడన్నారు. గుర్తిపట్టిన వారు సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ 08455-276333, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712656718కు సమాచారం ఇవ్వాలన్నారు.

కష్టపడి విధులు నిర్వర్తించేవారు.. ఎక్కడైనా పదోన్నతులు పొందుతారు



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రభుత్వ రంగంలో విధులు నిర్వహిస్తున్న వారు కష్టపడి పనిచేస్తే.. వారికి ఎక్కడైనా పదోన్నతులు ఖాయమని డీఎస్పీ వి రఘు అన్నారు. గురువారం జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరాబాద్ పట్టణానికి చెందిన కాంతారావు, చిరాకుపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన శ్రీనివాసరావు, రఘురా సంఘం పోలీస్ స్టేషన్ కు చెందిన కిష్టయ్యలు ఎస్సైలుగా పదోన్నతులు పొందడంతో వారిని అభినందించారు. ఇదివరకు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కోహిర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన అంజయ్య , జహీరాబాద్‌కు చెందిన వెంకటేశం, యాదయ్య, చిరాకుపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన విజయ్ కుమార్లు ఏఎస్సైలుగా పదోన్నతులు పొందారు. వారందరినీ డీఎస్పీ సన్మానించి తమ విధుల పట్ల నిబ్బతగా విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ తోట భూపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గాయపడిన విలేకరికి డీసీసీ ప్రధాన కార్యదర్శి పరామర్శ

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని చాప్టా గ్రామానికి చెందిన వీ6, వెలుగు రిపోర్టర్ కురుమ హుల్గొండ విధినిర్వాహణలో భాగంగా మంగళవారం కంగ్టికి వచ్చి తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్తుండగా.. రాంగ్ రూట్లో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ప్రమాదవశాత్తు ఆయన్ను ఢీకొట్టింది. దీంతో ఆయనకు మోకాలుకు తీవ్ర గాయం కాగా.. ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. ఈ విషయం తెల్సుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి గురువారం అతని ఇంటికి వెళ్లి పరవర్శించారు. ధైర్యం చెప్పి విధినిర్వాహణలో జాగ్రత్తగా తిరగాలని సూచించారు.

బ్రిజ్ భూషణ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ని వెంటనే అరెస్టు చేయాలని.. ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిజ్ భూషణ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని, రాజకీయ ప్రాతినిధ్యంతో సహా అన్ని పదవుల నుండి తొలగించాలన్నారు. మహిళా రెజ్లర్లపై జరిగిన లైంగిక వేధింపులపై సుప్రీం కోర్టు జడ్జీతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలన్నారు. మేరీ కోమ్ నివేదికను వెల్లడించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. పోరా డుతున్న మహిళా మల్ల యోధు లకు రక్షణ కల్పించా లన్నారు. బ్రిజ్ భూషణ్‌కు తోడు నిలిచి అతనితో పాటు లైంగిక వేధింపులకు పాల్పడిన సందీప్ సింగ్, ఇతర బాధ్యులైన వారిని శిక్షించాలన్నారు. ఆందోళన సందర్భంగా నమోదు చేసిన అక్రమ కేసులను ప్రభుత్వం ఉపసం హరించు కోవాలన్నారు. భేటీ బచావో, పడావో అంటూ చేస్తున్న శుష్క వాగ్దానాలు, బూటకపు నినాధాలకు పరిమి తం కాకుండా పాలకులు జెండర్ సమన్యాయాన్ని ఆచర ణలో పెట్టాలని, పోరాడి సాధించుకున్న మహిళల హక్కు లను, చట్టాలను అమలుచేయాలన్నారు. లైంగిక వేధింపు లకు వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేస్తున్న మహిళ రెజ్లర్లకు మద్దతుగా భవిష్యత్తులో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు.



దశాబ్ది సంబురాలు



- నేటి నుంచి 22 వరకు వేడుకలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ ఏర్పాట్లు
- పదేళ్ల ప్రగతిని చాటేలా కార్యక్రమాలు
- పండగలా రాష్ట్ర అవతరణ సంబురాలు
- ఊరూరా సమావేశాలు, ర్యాలీలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు కావస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్ని ఘనంగా నిర్వహిస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి 22 వరకు వేడుకలు నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. మూడు జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలకు సన్నాహాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజల్లో చాటాలా కార్యక్రమాలు రూపొందించారు. 21రోజుల పాటు పండుగ మాదిరి వేడుకల్ని నిర్వహించనున్నారు. ఎన్నిక ఏడాది కావడంతో రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలకు ప్రాధాన్య తనిస్తోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ఘనంగా వేడుకలు జరిపేందుకు అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. కార్యక్రమాలు జయప్రదంగా జరిగేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు, మండల స్థాయిలో తహసీల్దార్ల నేతృత్వంలో నిర్వాహణ కమిటీలేశారు.'

నేడు వేడుకలు షురూ..

జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఈ రోజు నుంచి దశాబ్ది ఉత్సవాలు షురూ కానున్నాయి. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా కేంద్రాలతో పాటు ఊరూవాడనా రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించనున్నారు. 8.50 గంటలకు తెలంగాణ తల్లికి పుష్పమాలాంకరణతో కార్యక్రమం ప్రారంభంకానుంది. ఆ తర్వాత అమరవీరుల స్థూపాలకు నివాళులు అర్పిస్తారు. 9 గంటలకు జాతీయ పతాకా విష్కరణ చేస్తారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే వేడుకలకు రాష్ట్ర హోంమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎండీ మహమూద్ అలీ హాజరవుతారు. ఆయనే జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే వేడుకలకు రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించే వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. జిల్లా కేంద్రాలతో పాటు డివిజన్ మండల, గ్రామ స్థాయిలో రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయాల్లో దశాబ్ది ఉత్సవాలు జరుపనున్నారు. తెలుగు తల్లి, అమరవీరులకు నివాళులు అర్పించి, జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. అనంతరం సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి. వివిధ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు.

విస్తృత ఏర్పాట్లు

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాటు చేసింది. జిల్లా, పట్టణ, మండల కేంద్రాల్లో విస్తృతంగా వివిధ రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు పెట్టారు. అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కూడా భారీ ఎత్తున దశాబ్ది ఉత్సవాల జయప్రదం కోసం ఫ్లెక్సీలు కట్టారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా కేంద్రాలతో పాటు జహీరాబాద్, ఆందోల్, పటాన్‌చెరు, నారాయణఖేడ్, నర్సాపూర్, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక డివిజన్ కేంద్రాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి వివిధ రూపాల్లో ప్రచారం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ లైట్లతో అలకం రించారు. పట్టణాల్లో దశాబ్ది ఉత్సవాల శోభ కనిపించేలా లైటింగ్స్, ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్ల స్థాయిలో పలుమార్లు సమీక్షా సమావేశాలు జరిపారు. ఉత్సవాల జయప్రదం కోసం కమిటీ వేశారు. ఆయా కమిటీలు చేయాల్సిన పనులు, జరుగుతున్న తీరును కూడా ఎప్ప టికప్పుడు సమీక్షిస్తున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా కలెక్టరేట్‌తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలను దశాబ్ది ఉత్సవాల కోసం ముస్తాబ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు ఫిస్ పెస్టివల్ నిర్వహిం చేందుకు పాత డీఆర్‌డీఎ కార్యాలయ ఆవరణలో స్టాల్స్ పెట్టనున్నారు. అక్కడక్క కవితా గోష్ఠులు నిర్వహిం చనున్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, అమరుల త్యాగా లు, రాష్ట్రం సాధించిన ప్రగతిని చాటేలా ఆటాపాటా సాంస్కృతిక కార్యక్రమాలు సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించనున్నారు.

ప్రగతిని చాటేలా వేడుకలు

బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజల్లో చాటేలా దశాబ్ది ఉత్సవాలను జరిపేందుకు సర్వం సిద్ధం చేశారు. తొలి రోజున జెండావిష్కరణ, నివాళులు, సందేశాలతో ముగియనుంది. ఈ నెల 3న వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని చాటేలా రైతు దినోత్సవాన్ని జరపనున్నారు. రైతులకు రైతు బంధు, బీమా, ఉచిత కరెంట్, మద్దతు ధర వంటి విషయాల్ని ప్రచారం చేయ నున్నారు. 4న శాంతి భద్రతలకు సంబంధించి సురక్షా దినోత్సవం జరపున్నారు. పోలీస్ శాఖ పనితీరు, ఫ్రెండ్లీ పోలీస్ సాధించిన ప్రగతిని వివరిస్తారు. 5న విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి, 6న పారిశ్రామిక ప్రగతి, 7న సాగునీటి దినోత్సవం, 8న చెరువుల పండగ, 9న సంక్షేమ సంబురాలు, 10న సుపరిపాలన దినోత్సవం, 11న సాహి త్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమ దినోత్సవం, 14న వైద్యారోగ్య దినోత్సవం, 15న పల్లె ప్రగతి, 16న పట్టణ ప్రగతి, 17న గిరిజనోత్సవం, 18న మంచినీళ్ల పండగ, 19న హరితోత్సవం, 20 విద్యా దినోత్సవం, 21 ఆధ్యాత్మిక దినోత్సవం, 22న అమరవీ రుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 21 రోజుల పాటు ఊరూ రా ఉదయం 11 గంటలకు సమా వేశాలు, ర్యాలీలు నిర్వహిస్తారు. దశాబ్ది ఉత్సవాల జయప్రదం కోసం సంగారెడ్డి కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్, సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతు న్నాయి.





ముస్తాబైన కార్యాలయాలు..

అన్నదానం కోసం రూ.25 వేల విరాళం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో రేపటి నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన గ్రామదేవతల ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా ఒక్కరోజు అన్నదానం కార్యక్రమానికి గాను గడ్డపోతారం గ్రామపంచాయతీ సర్పంచ్, పులిగిల్ల ఫౌండేషన్ అధినేత ప్రకాశం చారి రూ.25 వేలు గురువారం నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మహేష్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, అనంతగిరి యాదవ్, గొర్ల చిన్న శ్రీనివాస్ బృందం పాల్గొన్నారు



పేదింటి అమ్మాయి పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన సానియా బేగం తల్లిదండ్రులు మృతి చెందారు. దీంతో ఆ అమ్మాయి నానమ్మ, తాతల వద్ద ఉంటున్నది. కాగా ఇటీవలే ఆమెకు వివాహం నిశ్చమైంది. అయితే వివాహ ఖర్చులకు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని అదే గ్రామానికి చెందిన రుస్తుం జలీల్, పీపుల్స్ వెల్ఫర్ ట్రస్ట్ ఛైర్మెన్, బీఆర్ఎస్ నాయకులు విగ్రాహం శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి.. గురువారం ఆమె వివాహానికి హాజరై ఆర్థిక సాయం అందించి షాది ముబారక్ తెలిపారు. అనంతరం జలీల్ ఆయన్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజాగౌడ్, సాయాగౌడ్, రమేశ్ గౌడ్, ఉదయ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

దశ వసంతాలు..

దశ వసంతాలు
దిగ్ ది గంతాలు
మార్మోగిన స్వరం
చెలరేగిన రవం
జై తెలంగాణ... జై జై తెలగాణ
ఆత్మ గౌరవం నింగిన నిలిచింది
అస్తిత్వమే.. కేతనం అయింది
ఆకలి తీర్చేరైతన్న
అభాగ్యు లైనా అనాథలైన
అందరూ రాజులైన రాజ్యా న
ఆదుకున్న ఆసరా జీవితాన
మృత్యువును చూసివచ్చిన క్షణాలు
మిగిల్చాయి స్వరాష్ట్ర స్వప్నాలు
మట్టిపని కైనా ఇంటోడే మంచిది కదా
మన వాడే రాజైతే బతుకు మారిపా
దా
నాలుగు కోట్ల గుండె శ్వాసకు పదేళ్ల
నాగరికతా లోకాన నిలవాలి నూరేళ్ళు
ప్రతి గుండె కదిలిన స మయం
పది వసంతాల కు చేరిన సంబరం
రాముడు..బాహుబలుడు ఒక్కరయ్యేను
రాష్ట్రానను పాలనతో వారిని
తలపించేను
ఇంకేదో కోరుకుంటుంది
ప్రజాహృదయం
ఇంకెప్పుడు చదువరులకు ఉద్యోగ
ఉదయం
సకల జనులు కలిస్తేనే సాక్షాత్తు
తెలంగాణ
స్వప్నాల తీరాలు చేరితే నే బంగారు
తెలంగాణ...



– మంగళగిరి
రామచంద్ర మూర్తి
కవి,రచయిత,ప్రభుత్వ
ఉపాధ్యాయుడు
చేర్యాల, సిద్దిపేట
జిల్లా

వర్షాకాలం దృష్ట్యా అత్యవసర సహాయక బృందాల ఏర్పాటు



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాబోయే వర్షాకాలంలో అత్యవసర సమయంలో సేవలు అందించేందుకు జిహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అత్యవసర సహాయక బృందాలను ఏర్పాటు చేసినట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో సహాయక బృందాల వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకా లంలో అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు 24 గంటల పాటు సహాయక బృందాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు మురుగునీటి కాలువలు, నాళాలు పొంగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. భారతి నగర్, రామచంద్రపురం, పటాన్ చెరు డివిజన్ల పరిధిలో ఒక్కో బృందం పనిచేస్తుందని పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ ఇన్‌స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్‌లకు పదోన్నతి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మల్టిజోన్-II, హైదరాబాద్ ఉత్తర్వుల ప్రకారం సంగారెడ్డి జిల్లాకు చెందిన 17 మంది అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్‌లకు సబ్-ఇన్‌స్పెక్టర్స్‌గా, 38 మంది హెడ్ కానిస్టేబుల్స్‌కు అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతి కల్పిస్తూ సంగారెడ్డి జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ ఉత్తర్వులు వెలువరిచారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ.. ఎన్నో విపత్కర పరిస్థితులలో తమ విధులను సక్రమంగా నిర్వహించి, సుదీర్ఘ సర్వీసులో ఎలాంటి రిమార్క్ లేకుండా తమ బాధ్యతను నిర్వర్తించి జిల్లాకు చెందిన 55 మందికి సబ్-ఇన్స్పెక్టర్స్‌గా, అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్స్‌గా పదోన్నతి రావడం సంతోషంగా వుందన్నారు. పదోన్నతితో భాధ్యత మరింత పెరిగిందని గుర్తుచేశారు. ఎస్‌హెచ్‌ఓలుగా ఎక్కడ విధులు నిర్వహించిన పై అధికారుల ఆదేశానుసారం నడుచుకుంటూ, సలహాలు, సూచనలు తీసుకొని నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ సూచించారు. పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి. ఉషావిశ్వనాథ్, ఎస్‌బీ ఎస్ఐ యాదవరెడ్డి, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షులుదుర్గారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణలో ఇండ్ల స్థలాల పోరాటం ఉధృతం చేస్తాం

- సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్
- హమాలి కాలనీ, భగత్‌సింగ్ నగర్‌లో వేసిన గుడిసెల సందర్శన



నవతెలంగాణ-మెదక్‌టౌన్

తెలంగాణలో ఇండ్ల స్థలాల పోరాటం ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ అన్నారు. గత ఐదు నెలల నుంచి మెదక్ జిల్లాలో గుడిసెల పోరాటం కొనసాగుతున్న సందర్భంగా గురువారం ఆయన గుడిసెలను సందర్శించి.. అక్కడి వసతులు, ప్రభుత్వ విధానాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి పదేండ్లు గడుస్తున్నా అమలు జరగలేదన్నారు. పది సంవత్సరాల వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు కానీ.. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో పేదలు లక్ష ఎకరాల్లో గుడిసెలు వేసుకొని ప్రభుత్వంపై పోరాటం నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. పేద ప్రజలు ఇల్లు లేక ఇంటికి కిరాయిలు కట్టలేక ప్రభుత్వంతో తెగించి గుడిసెలు వేసుకుని పోరాటానికి నాంది పలికారని అన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని గుడిసెలో వేసుకొని పోరాటం ప్రారంభించారన్నారు. ఈ పోరాటానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు పలుకుతుందన్నారు. పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు సాధించుకునే వరకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పోరాటంలో నిలబడి పోరాడితే పోయేదేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే మల్లేశం, నాయకులు మొయినుద్దీన్, నాగమణి, స్వరూప, రామక్క, సక్కుబాయి, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయమైన విద్యా విధానం కోసం పోరాడుదాం





నవతెలంగాణ-మెదక్‌టౌన్

శాస్త్రీయమైన విద్యా విధానం అమల్లోకి తీసుకురావాలని.. అందుకోసం ప్రతీ ఒక్కరూ పోరాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం ఆనాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్నదని కొనియా డారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరణ చేసే దిశగా అడుగులు వేస్తున్నదని ఆరోపించారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం ప్రయత్నం చేస్తున్నదని వాపోయారు. విదేశీ యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ రెడ్ కార్పేట్‌తో ఆహ్వానిస్తున్నా రన్నారు. విద్యారంగంలోకి శాస్త్రీయ భావాలను మూఢన మ్మకాలను పెంచి పోషించే విధంగా నూతన విద్యా విధానాన్ని తయారు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని, గత మూడేండ్లుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఉన్నత చదువులకు వెళ్లకుండా అడ్డుకుంటున్నదన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తామని చెబుతూ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు ఇష్టాను సారంగా అనుమతులు ఇస్తున్నదని మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాటలు చేస్తున్నదని.. విద్యార్థులు కూడా ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్, ఉపాధ్యక్షులు జగన్, జిల్లా సహాయ కార్యదర్శులు అజయ్, శ్రావణి, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మహిళా రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన బీజేపీ ఎంపీ, డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషన్ శరన్‌సింగ్ వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ డిమాండ్ చేశారు. అఖిల భారత స్థాయిలో రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహిళా కుస్తీ, మల్లయోధులకు మద్దతుగా గురువారం సిద్దిపేట కొత్త బస్టాండ్ వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా కుస్తీ, మల్లయోధులను లైంగిక వేధింపులకు గురిచేసి.. రెజ్లర్ల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు దర్జాగా బయటకు తిరుగుతుంటే కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోడీ నోరు విప్పటం లేదని దుయ్యబట్టారు. అరెస్టుకు ఆదేశాలు ఇవ్వటం లేదని ఇంత దుర్మార్గం దేశ చరిత్రలో ఎన్నడు జరగలేదన్నారు. నూతన పార్లమెంటు ప్రారంభోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీ నగరంలో శాంతియుతంగా రెజ్లర్లు నిరసన తెలియజేస్తుంటే వారిపై ప్రభుత్వం దాడి చేయించడం క్రీడాకారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. వెంటనే బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి, సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్,ఐద్వా జిల్లా నాయకురాలు జాలిగపు శిరీష, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డిమైన అరవింద్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్, శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మారెడ్డి, లింగం, నాగరాజు, రవి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద నివారణపై అవగాహన

నవతెలంగాణ-జోగిపేట

వేసవికాలంలో అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగా హన కల్పిస్తున్నట్టు జోగిపేట ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌గౌడ్ తెలి పారు. గురువారం స్థానిక బావార్చి హోటల్ వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే తమకు సమాచారం అందించాలన్నారు. అగ్ని ప్రమాద నిబంధనలను ప్రతీ ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఆంజనేయులు, రామకృష్ణ, గణేష్, రాజేందర్, హోటల్ యజమాని విజయ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

తరుగు పేరిట మిల్లర్ల దోపిడి..

- లోడ్ ధాన్యానికి రెండు బస్తాలు మైనస్
- చెప్పినట్టు వినకుంటే లోడింగ్ ఆపేస్తామంటున్న మిల్లర్లు
- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- అన్నదాతల వేడుకోలు



నవతెలంగాణ-దుబ్బాక


కష్టపడి పండించిన పంటను ఆరబెట్టి మార్కెట్ యార్డ్‌కు తీసుకొస్తే తరుగు పేరిట మిల్లర్లు దోపిడి చేస్తున్నారని, తాము చెప్పినట్టు వినకుంటే ధాన్యం లోడింగ్ ఆపేస్తామంటూ మిల్లర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నదాతలు మండిపడు తున్నారు. దుబ్బాక పుర పాలిక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన రైతులు ఇస్తారిగల్ల అశోక్, జమున గారి సంతోష్ లు గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇస్తారు గల అశోక్‌కు చెందిన 150 ధాన్యం సంచులు, జమునగారి సంతోష్‌కు చెందిన 197 ధాన్యపు సంచుల్ని లారీలో లోడ్ చేశామన్నారు. అయితే ఒక్కొక్కరికి ఒక్కో సంచి చొప్పున రెండు ధాన్యపు సంచుల్ని మైనస్ చేశారన్నారు. ఇలా మైనస్ చేసిన ధాన్యపు సంచుల్ని వాళ్ల అకౌంట్ లో రహస్యంగా వేసుకుని ఆ డబ్బుల్ని అన్యాయంగా తీసుకుంటు న్నారని ఆరోపిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి వీరిపై చర్యలు తీసుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.పిఎసిఎస్ సిబ్బంది మాత్రం ప్రభుత్వ నిబంధనలకు మేరకే తరుగు కట్ చేస్తున్నామని తెలిపారు.

పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు పొడగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కళా శాలలో ఉన్నత విద్యనభ్యసిస్తున్న బీసీ, ఈబీసీ విద్యార్థుల నుంచి ఉపకారవేతనాల కోసం దరఖాస్తు గడువును ప్రభుత్వం మరోకసారి పొడగించినట్టు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ. జగదీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. 2022-23 విద్యా సంవత్సరానికి గాను రెన్యు వల్, ఫ్రెష్ ఉపకారవేతనాలకు దరఖాస్తు చేసుకోవడానికి మరియొకసారి అవకాశాన్ని కల్పించామని కళాశాల ప్రిన్సిపాల్ చెప్పారు. ఇంటర్ మిడియెట్ ఆ పై స్థాయిలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థుల ఉపకారవేతనాల దరఖాస్తులను ఆన్‌లైన్ చేసుకోవడానికి ఈనెల15ను చివరి గడువుగా ప్రభుత్వం పొడగించిందన్నారు. సంభందిత ప్రిన్సిపాల్స్ ఆయా విద్యార్థులకు విషయాన్ని తెలియజేసి వారిని ప్రోత్సహించి 15లోగా వారి దరఖాస్తులను http://telanganaepass.cgg.gov.in website లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

నవతెలంగాణ 2



సంగారెడ్డి

శుక్రవారం 02 జూన్ 2023

వ్యక్తి అదృశ్యం..



నవతెలంగాణ-సంగారెడ్డి

కోతిమీర తీసుకువస్తానని ఆటోలో ఇంటినుంచి బయటికి వెళ్లిన ఓ ఆటోడ్రైవర్ అదృశ్యమైన ఘటన సంగారెడ్డి పట్టణంలోని బాబానగర్ కాలనీలో జరిగింది. సంగారెడ్డి పట్టణ సిఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణం బాబ నగర్‌కి చెందిన పంబాల ప్రదీప్(26) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. అయితే గతనెల 31(బుధవారం)న ఉదయం అందాద 5.00 గంటల సమయంలో కోతిమీర తీసుకురావడం కోసం టీఎస్15యూడీ4823 అనే నెంబర్ గల తన ఆటోలో ఇంటి నుంచి పటాన్‌చెరుకు వెళ్లాడు. సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. చుట్టుపక్కల, బంధువులకు ఫోన్ చేసి కనుక్కోగా ఎలాంటి జాడ తెలియ రాలేదు. దీంతో పంబాల ప్రసన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.ఆచూకీ తెలిసినవారి సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ 08455-276333, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712656718 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-న్యాల్కల్

రాయికోడ్ మండలంలోని పాంపాడు గ్రామంలో గురువారం జరిగిన న్యాల్‌కల్ మండల జెడ్పీటీసీ స్వప్నభాస్కర్ బామ్మర్ది సురేష్ వివాహ వేడుకలకు జహీరాబాద్ ఎమ్మెల్యే కె. మాణిక్‌రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నాయకులను శాలువాతో సన్మానించారు.వారితో పాటు నాయకులు భాస్కర్, బసవరాజ్, రాజు, తిమోతి, జయరాజు తదితరులు ఉన్నారు.



అంగన్వాడీ సెంటర్‌కు 2 ఫ్యాన్లు అందజేత

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 1వ అంగన్వాడీ సెంటర్‌కి 17వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ బొల్లారం అధ్యక్షుడు వి.హన్మంతురెడ్డి రెండు ఫ్యాన్లు అందజేశారు. గురువారం ఒకటో అంగన్వాడీ సెంటర్‌ను ఆయన సందర్శించారు. బాలింతలకు, గర్భిణీలకు, పిల్లలకు అందించే ఆహారం, పాలు, గుడ్లు, సక్రమంగా పౌష్టికాహారం అందించడం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ సెంటర్‌కి రెండు ఫ్యాన్లు కావాలని అంగన్వాడీ టీచర్ ప్రదీప ఆయన దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి తన సొంత నిధులతో రెండు ఫ్యాన్లను అందజేశారు.



పాఠశాలల పున:ప్రారంభంపై సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్

జూన్ 12వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం అవుతాయని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. దీంతో గురువారం న్యాల్‌కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు రేపటి నుంచి బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని.. గ్రామాల్లో తిరిగి విద్యార్థుల అడ్మిషన్లు చేయాలన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలకు 17,000 విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఎంఈఓ కార్యాలయానికి చేరుకున్నాయన్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-జిన్నారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన తెలం గాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిన్నారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురు వారం విలేకరులతో మాట్లాడుతూ.. జిన్నారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో దశాబ్ది ఉత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గ్రామ పంచాయతీల వారీగా ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేకమైన ఏర్పాట్లతో పాటు ప్రత్యేక అధికారులను కూడా నియమించామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున పాల్గొని దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఘనంగా శ్రీనివాస్ చౌదరి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారంలోని ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీనివాస్ చౌదరి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలను రవీందర్ రెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ వేణుపాల్ రెడ్డి, వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వాగ్దేవి హై స్కూల్‌లో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేశారు. విద్యార్థుల మధ్య తన జన్మదినం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని శ్రీనివాస చౌదరి అన్నారు.అనంతరం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



గర్భిణీ స్త్రీలకి పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ ధ్యేయమని ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి అన్నారు. బొల్లారంలోని ఒకటో అంగన్వాడి సెంటర్‌ని గురు వారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. గతంలో అక్షయ పాత్ర ద్వారా పౌష్టికాహారాన్ని అం దజేసేవాం న్నారు. 2017వ సంవత్సరం నుండి 2023 మే 31వ తేదీతో ఆ ప్రక్రియ ముగిసిందన్నారు. దీంతో ప్రభుత్వమే బియ్యం, పప్పు ధాన్యాలు, నూనె, పాలు, గుడ్లు సరఫరా చేస్తున్నదన్నారు. అంగన్వాడి ద్వారా వంట చేస్తూ గర్భిణీల కు, పిల్లలకు బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రదీప తదితరులు పాల్గొన్నారు.

ఊరురా ఘనంగా దశాబ్ది ఉత్సవాలు





నవతెలంగాణ-సంగారెడ్డి

ఊరురా తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఉల్లాసంగా పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలం గాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 2014-2023, సంగారెడ్డి జిల్లా పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 2 నుండి 22 వరకు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలందరూ పాల్గొనాలనీ కోరారు. అదేవిధంగా ఆయా ఉత్సవాల ఇన్చార్జి అధికా రులందరూ సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ మురళీధర్, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, సిపిఓ, వ్యవసాయ శాఖ జెడి నరసింహారావు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రి దేవి, డిడబ్ల్యూఓ పద్మావతి, డిఆర్ఓ నగేష్, కలెక్టరేట్ ఏవో మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది వేడుకల ఏర్పాట్ల పరిశీలన..

కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించ తలపెట్టిన దశాబ్ది వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ శరత్ పరిశీలించారు. ఆయా ఏర్పాట్ల విషయమై పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ముఖ్య అతిథికి, ఆహుతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ నగేష్, ఏఓ మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విగ్రహాల కోసం ఎమ్మెల్యే లక్షా యాభై వేల విరాళం

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో గ్రామ దేవతలు లింగమయ్య, బొడ్రాయి, నవగ్రహాలు, ఊరడమ్మ ఇతరత్రా ఉత్సవ నిర్వహణ కార్యక్రమ నేపథ్యంలో విగ్రహాల ప్రతిష్టాపనలో భాగంగా గ్రామదేవతల విగ్రహాలకయ్యే ఖర్చుకు సంబంధించి ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గురువారం సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్‌లతో కలిసి పెద్దమ్మ గూడెం గ్రామస్తులకు అందజేశారు. అంతకు ముందు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో పెద్దమ్మ గూడెం యాదవ సోదరుల బృందం, జిన్నారం గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు పెద్దమ్మ గూడెం గ్రామంలో జూన్ 3 నుంచి ఐదు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన గ్రామ దేవతల ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాల తీరుతెన్నులను వివరిస్తూ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ , బిఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, జిన్నారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ నీలం సంజీవ, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుబ్బాక మహేష్, గ్రామపంచాయతీ కో ఆప్షన్ నెంబర్ గోపగోని శ్రీనివాస్ గౌడ్, నాయకులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, గోకర్ శ్రీధర్ గౌడ్, వెంకటేష్, అనంతగిరి యాదవ్, మల్లేష్, గొర్ల చిన్న శ్రీనివాస్ యాదవ్, నిఖిల్ గౌడ్,పెద్దమ్మ గూడెం యాదవ సోదరుల బృందం పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వై.నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలోని వివిధ కళ్యాణ మండపాల్లో గురువారం జరిగిన వివాహాది శుభకార్యాల్లో టీపీసీసీ నాయకులు వై.నరోత్తం పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. జహీరాబాద్ పట్టణం పస్తాపూర్ గ్రామంలో గల యస్.వి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జహీరాబాద్ పట్టణం ఎన్.శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె వివాహానికి, కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామంలోని పటేల్ ఫంక్షన్ హాజల్ లో జరిగిన సీనియర్ జర్నలిస్ట్ బి.అశోక్ సోదరుని వివాహానికి, కోహిర్ మండల కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నాగిరెడ్డిపల్లి గ్రామం ఎడ్ల నర్సింలు కుమారుని వివాహానికి, రాయికోడ్ మండల కేంద్రం వీరభద్రేశ్వర కల్యాణ మండపంలో జరిగిన ఝరాసంగం మండలం కప్పాడ్ గ్రామం యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు యం.శివరత్నం కుమార్తె వివాహానికి, న్యాల్‌కల్ మండలం రేజింతల్ సిద్ధివినాయక మందిరంలో జరిగిన వికారాబాద్ జిల్లా మోత్కుపల్లి గ్రామం యస్.జైపాల్ రెడ్డి కుమారుని వివాహానికి, న్యాల్ కల్ మండలం న్యామతాబాద్ సమీపంలో గల బేతేస్థ ప్రార్థన మందిరంలో జరిగిన న్యామతాబాద్ గ్రామం ఏ.శాంతకుమార్ కుమారుని వివాహానికి హాజరై వధూవరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోహిర్ జెడ్పీటీసీ రాందాస్, ఎంపీపీ అధ్యక్షురాలు మాధవి మాజీ ఎంపీపీ బాగన్న,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, ఈశ్వరప్ప, మాజీ ఎంపీటీసీ అశోక్,మాజీ సర్పంచ్‌లు అంజన్న,రాములు సర్పంచ్ రామకృష్ణ, పిఎసిఎస్ మాజీ చేర్మెన్ శంకర్ రెడ్డి, మునిర్ పటేల్, రియాజోద్దీన్,నర్సింలు, అలిమోద్దీన్, రాంరెడ్డి,రంజిత్ కుమార్, షౌకత్ అలీ మహ్మద్ యూసుఫ్,షాహిద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై ఎంపీడీఓ పరిశీలన

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని మామిడ్గి, ఉసెల్లి, హద్నూర్, న్యాల్‌కల్‌లోని ఆయా గ్రామాల రైతు వేదికల్లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల ఏర్పాట్లను మండల స్పెషలాఫీసర్ రాఘవరావు, ఎంపీడీవో వెంకట్‌రెడ్డి, గ్రామ ఏఈవోలు, మామిడిగి సర్పంచ్ చంద్రప్పతో కలిసి గురువారం పరిశీలించారు. నేటి నుంచి ఈనెల 22 తేదీ వరకు 21 రోజులపాటు దశాబ్ది వేడుకలను నిర్వహించాలన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని ఏఈవోలకు, సర్పంచులకు ఎంపీడీఓ సూచిం చారు. రైతు వేదికలు విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించాలన్నారు. 3 తేదీన ఆ క్లస్టర్లలోని గ్రామాల రైతులు ఎడ్లబండతో, ట్రాక్టర్లతో ర్యాలీగా రైతు వేదిక వద్దకు చేరుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేపట్టిన సంక్షేమ పథకాల గురించి రైతులతో సమావేశం నిర్వహించి.. జాతీయ గీతాలాపనతో రైతుల ప్రసంగాన్ని వినిపించాలన్నారు. రైతులతో ఏఈవోలు, అధికారులు, సర్పంచ్లులు, ఎంపీటీసీలు సామూహిక భోజనాలు చేయాలన్నారు.

బాధిత కుటుంబానికి అనంత నవీన్‌కుమార్ చేయూత

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్కల్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఇమ్రాన్ మేనల్లుడు గత కొంతకాలంగా శ్వాసకోస సమస్యతో బాధపడుతూ ప్రస్తుతం బీదర్ జిల్లా కేంద్రంలోని గురుపదంప నాగ్మార్‌పల్లి ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే విషయం తెల్సుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంత నవీన్ కుమార్ గురువారం బాధితుడిని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వైద్యు ఖర్చులో కొంతమేర తగ్గించారు. అటు పిమ్మట అనంత్ నవీన్‌కుమార్ సతీమణి సలోమీ షైనీ ఆసుపత్రికి రూ.7500 సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. దీంతో ఇమ్రాన్ కుటుంబ సభ్యులు నవీన్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి



నవతెలంగాణ-మునిపల్లి

ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలను తప్పనిసరిగా కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్యకర్త సంఘం కమిటీ జిల్లా సహాయ కార్యదర్శి డి.కుమార్ డిమాండ్ చేశారు. ఉపాధి పని ప్రదేశాల్లో గురువారం ఆయన కూలీల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ కూల సమస్యలను పరిష్కరించాలని, పని ప్రదేశాలలో కలిసి సౌకర్యాలైన టెంటు మెడికల్ కిట్టు, మంచినీళ్లు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు పెంచాలని, రోజు కూలి రూ.600 ఇవ్వాలని, గడ్డపార గంప పార ఉపాధి కూలీలకు ఇవ్వాలన్నారు. కొంత మందికి 15 నుంచి 20 రోజుల బకాయి డబ్బులను వెంటనే వచ్చేలా చూడాలని, పట్టణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. జనవరి 5న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లు ధాన్యం వెంటనే దింపుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రైస్ మిల్లర్లు లక్ష్యం మేరకు ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో ధాన్యం తరలింపు, అన్లోడ్ చేసుకోవడం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని వెంటనే దింపుకోవాలన్నారు. ధాన్యం లారీలు దింపుకోని వారిపై చర్యలు తీసుకోవాలని డీఎస్ఓ కు ఆదేశించారు. ధాన్యం సకాలంలో దించుకోకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హమాలీలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసుకుని ధాన్యం లారీలు వచ్చిన వెంట వెంటనే అన్లోడ్ చేయాలని సూచించారు. రైస్ మిల్లులకు వెళ్లిన లారీలన్నీ ధాన్యం అన్లోడ్ అయిన వెంటనే తిరిగి నేరుగా కొనుగోలు కేంద్రాలకు వెళ్లాలన్నారు. ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తమ డ్రైవర్లకు కొనుగోలు కేంద్రానికి వెళ్లాలని కచ్చితమైన సూచనలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలోనూ సీరియల్ నంబర్ పాటించాలని, ఎవరు మొదటగా కాంటా వేస్తారో వారివి మొదటగా లోడ్ చేసి రైస్ మిల్లులకు పంపాలని సూచించారు. ప్రతిరోజు లక్ష్యం మేరకు ధాన్యాన్ని దింపుకోవాలని, రోజువారి నివేదికను మిల్లుల వద్ద ఉన్న పాయింట్ పర్సన్, డిప్యూటీ తాసిల్దార్ నుండి రావాలన్నారు. లారీలు సక్రమంగా వెళ్లాలని, డ్రైవర్లు సరిగ్గా ఉండేలా చూడాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లకు సూచించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి రైస్ మిల్లు వద్ద దశాబ్ది ఉత్సవాల ఫ్లెక్సీ/పోస్టర్లు ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పారిశ్రామిక దినంను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వనజాత, డిఎం సుగుణ బాయ్, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల పరిధిలోని సుల్తాన్పూర్, కిష్టారెడ్డిపేట గ్రామాల్లో నిర్మిస్తున్న ఫంక్షన్ హాళ్లు, దాయర నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కెఎస్ఆర్ కాలనీలో నూత నంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం నిర్వహిం చిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాగా ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ ఎంపీపీ దేవాన ందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సర్పంచులు కృష్ణ, భాస్కర్‌గౌడ్, వైసీపీ సునీత సత్యనారాయణ, నాయకులు రాజు, పంచాయతీరాజ్ డీఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతంలో వీవోఏలదే ముఖ్య భూమిక

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- రూ.6 లక్షల సొంత నిధులతో గ్రామైక్య సంఘం సహాయకులకు ఏకరూప దుస్తులు, ఐడి కార్డుల పంపిణీ



నవతెలంగాణ-పటాన్ చెరు

గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతంలో గ్రామైక్య సంఘం సహాయకులు (వీవోఏ)లు భూమిక పోషిస్తున్నారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి, మున్సిపాల్టీ, గ్రామాల్లో పనిచేస్తున్న 200 మంది వీవోఏలకు రూ.6 లక్షలతో కొనుగోలు చేసిన రెండు జతల ఏకరూప దుస్తులు, ఐడెంటి కార్డులను పంపిణీ చేశారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్ చెరు మండల పరిధిలో పనిచేస్తున్న వీఏవోలకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పనగేష్ యాదవ్, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థిని సన్మానించిన మాజీ జెడ్పీటీసీ





నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్‌లో 2022-23 విద్యా సంవత్సరానికి పాఠశాల టాపర్‌గా నిలిచిన కోపనాతి హరిప్రియ(9.7/10)ను జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలను రోజా బాల్ రెడ్డి, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ఉదయభాస్కర్‌రెడ్డి శాలువాతో సన్మానించి బహుమతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అతి తక్కువ ఫీజుతో అత్యుత్తమ విద్యను అందిస్తున్న పాఠశాల శ్రీ వాగ్దేవి హై స్కూల్‌ను అభి నందించారు. టాపర్‌గా మంచి గుర్తింపు తెచ్చిన విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని కొనియా డారు. శ్రీ వాగ్దేవి హై స్కూల్‌లో ఎస్ఎస్‌సి ప్రారంభించిన సంవత్సరం నుండి ఈ విద్యా సంవత్సరం వరకు కూడా 100శాతం ఉత్తీర్ణత సాధించడంలో పాఠశాల యాజ మాన్యం కృషి ఎంతో ఉందన్నారు. హరిప్రియకు పాఠశాల తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



దశాబ్ది వేడుకలు అంబరాన్నంటాలి

- మండల ప్రత్యేక అధికారి జయదేవ్
- దశాబ్ది ఉత్సవాల అవగాహన సదస్సుకు ప్రజా ప్రతినిధుల గైర్హాజరు

నవతెలంగాణ-ఝరాసంగం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకల సంబరాలు అంబరానంటేలా చూడాలని మండల ప్రత్యేక అధికారి జయదేవ్ అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి సమావేశ కార్యాలయంలో ఎంపీపీ కే.దేవదాస్ అధ్యక్షతన ఎంపీడీవో సుజాత సమ క్షంలో సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని పదో ఏటా అడిగిడుతున్న సందర్భంగా నేటి నుంచి ఈనెల 22 వరకు దశాబ్ది ఉత్స వాలను నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో 9 సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన విజయాలను, పథకాలను ప్రతి ఇంటికి చేరేలా ప్రచారం చేయాలన్నారు. 20 రోజులపాటు జరిగే ఈ సంబరాలపై ఏ డిపార్ట్మెంట్ ఎలాంటి పనులు చేయాలి, ఏ ప్రాంతాలలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి అనే విధి విధానాలపై ఆయా శాఖ అధికారులకు వివరించారు. మండ లంలోని ప్రజాప్రతినిధులు మొక్కుబడిగా ఒకరిద్దరూ హాజరయ్యారు. తప్పమిగతా ఆయా గ్రామాల సర్పంచులు గైరాజరయ్యారు. ఎంపీటీసీ రజిని ప్రియ, తహసీల్దార్ శ్రీనివాస్, నాయక్ తహసిల్దార్ రాజిరెడ్డి, సూపరి ంటెంట్ మారుతి విట్టోబా, ఎంపీఓ లక్ష్మయ్య,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుభాష్ రావు, సర్పంచులు అమర్జిత్, అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
శుక్రవారం 02 జూన్ 2023



రాష్ట్ర అవతరణ వేడుకలకు ఏర్పాట్లు



నవతెలంగాణ-మెదక్ రూరల్ : కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించబోయే రాష్ట్రావతరణ వేడుకలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ శాఖలు ఏర్పాటు చేయబోయే స్టాల్స్, ప్రేక్షకులు కూర్చునే గ్యాలరీ ప్రాంతాలను ఇంచార్జి ఎస్పీ సింధు శర్మ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి అభివృద్ధి శాఖామంత్రి తలసాని యాదవ్ ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జిల్లాలో అమలుజరుగుచున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తరువాత అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం, ప్రశంసా పత్రాల ప్రధానం, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి లబ్దిదారులకు రుణాలు పంపిణి చేస్తారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాల్సిందిగా డీఈఓకు సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు.

అన్ని మతాలకు సమానప్రాధాన్యత

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణానికి రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. అన్ని మతాలు, కులాలకు సమానప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ఎంపీటీసి పొట్టోళ్ల లత వెంకట్‌గౌడ్, నాయకులు కృష్ణాగౌడ్, సురెందర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, నరెందర్‌గౌడ్, సాయిరాంగౌడ్, కోఆప్షన్ సభ్యులు మున్వర్, సుధాకర్, మహెందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఎంపీఓ

- చిలిపిచెడ్ ఎంపీఓ ఇష్టారాజ్యం
- 12.00 గంటలు దాటినా ఖాళీ కుర్చీతోనే దర్శనం
- చెప్పుకోలేక మౌనం పాటిస్తున్న ఎంపీడీవో

నవ తెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ఎంపీఓ కృష్ణమోహన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రతిరోజు 12 అయినా ఆఫీసుకు హాజరు కారని మండల ప్రజలు మండిపడుతున్నారు. గురువారం 11:30 సమయానికి కూడా ఎంపీఓ కృష్ణమోహన్ కుర్చి ఖాళీగా దర్శనమిచ్చింది. మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే సాధారణ సర్వసభ్య సమావేశనికి కూడా సమయపాలన పాటించరు. సాధారణ సర్వసభ్య సమావేశం 11 గంటలకు ప్రారంభం అయితే, ఎంపీఓ కృష్ణమోహన్ 12 గంటల తర్వాతనే హాజరైన రోజులు ఉన్నాయి. మండలానికి చెందిన పలు గ్రామాల సర్పంచులు ఫోన్ చేస్తే కూడా ఏ ఊరు సర్పంచ్ అని, గుర్తుపట్టని దాఖలాలు కూడా ఉన్నాయి. కృష్ణ మోహన్‌కు ముందు ఎంపీఓగా పని చేసిన పోలేశ్వర్ రాజ్ మూగ వ్యక్తి అయినా మండలంలో అన్ని గ్రామాలను సందర్శించి ఏ సమాచారమైనా వెంట వెంట మండల సర్పంచులకు అందజేసేవారని, గ్రామపంచాయతీలను తనిఖీ చేసేవారు. ఇప్పుడున్న ఎంపీఓ గ్రామపంచాయతీలను తనిఖీ చేసిన దాఖలాలే లేవని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు కలెక్టరేట్ వద్ద సమ్మెలో ఉన్న రోజులు మండలంలోని గ్రామపంచాయతీలు తనిఖీ చేసే ఎంపీఓ ఏ గ్రామాల్లో కూడా తనిఖీ చేయలేరు. జిల్లా అధికారులు, ఎమ్మెల్యే మండలానికి వస్తే ఆ రోజు ముందుంటారని ప్రజలు తెలిపారు. కానీ మిగతా రోజులు 12 తర్వాతనే ఎంపీడీవో ఆఫీస్ కు వస్తారని, ఎంపీఓ కృష్ణ మోహన్ కంప్యూటర్ ఆపరేటర్లతో, మండలానికి చెందిన కొంతమంది పంచాయతీ సెక్రటరీలతో చక్రం తిప్పుతారని పలువురు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సమయపాలన పాటించే విధంగా చూడాలని పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కోరుకుంటున్నారు. ఈ విషయంపై 'నవ తెలంగాణ విలేఖరి' ఇంతకుముందే వివరణ కోరగా నీకు నేను సమాధానం చెప్పనని దాటవేశారు. నేను నా పై అధికారులకు మాత్రమే సమాధానం ఇస్తానని నువ్వు అడగడానికి



ఎవరని?.... ఎంపీడీవో ముందు దురుసుగా సమాధానం ఇచ్చారు. ఎంపీఓ కృష్ణమోహన్ సరిగ్గా విధులకు హాజరు కాకపోవడంతో ఎంపీడీవో ఏమి తోచక నెత్తి పట్టుకుంటూ, ఏమి తోచక ఎంపీడీవో మౌనం పాటిస్తున్నారు.

తపాల శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తపాలా శాఖ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ శాఖలో ఖాతాలను తెరుచుకుని పొదుపు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సూచించారు. తూప్రాన్ మండలం మల్కాపూర్‌లో తపాలా శాఖ నూతన కార్యాలయాన్ని తపాలా శాఖ సూపరిండెంట్ శ్రీహరితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి హరీష్‌రావ్ చొరవతో గ్రామానికి తపాలా కార్యాలయం మంజూరైందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన తపాలా కార్యాలయంలో గ్రామంలోని ప్రజలు తప్పకుండా నూతన ఖాతాలను తెరుచుకోవాలని అలాగే కార్యాలయంలో ప్రజలకు మంచి సేవలను అందించడంతో పాటు తపాలా శాఖను పటిష్టం చేయడానికి కృషి చేయనున్నట్టు సూపరిండెంట్ శ్రీహరి తెలిపారు. తమ గ్రామానికి తపాలా శాఖ కార్యాలయాలన్ని మంజూరు చేయించడంపై రాష్ట్ర మంత్రి హరీష్‌రావ్‌కు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో శ్రీనివాస్‌రావ్, ఇంచార్జ్ ఎంపీడీవో రమేష్, గ్రామ సర్పంచ్ మన్నె మహాదేవి, ఎంపీటీసి పంజాల వెంకటమ్మ, ఉపసర్పంచ్ అంజనేయులుగౌడ్, తపాలా శాఖ సీఐ సందీప్, వార్డు సభ్యులు మన్నె మమత, కార్యదర్శి మహెందర్‌రెడ్డి, మేకిన్‌మల్కాపూర్ యూత్ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిరుత పులి పాదం కాదు హైనాది

అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్



నవతెలంగాణ-వెల్దుర్తి : మండల పరిధిలో కుక్కునూరు గ్రామ పరిసరాల్లో సంగారెడ్డి చెరువు ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు తాము తీవ్ర భయభ్రాంతులకు గురైనట్లు గ్రామస్తులు అటవీశాఖ వెల్దుర్తి డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్ కు సమాచారం చేరవేశారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సంగారెడ్డి చెరువు పరిసరల ప్రాంతాలకు వెళ్లి పాదముద్రలను గుర్తించినట్లు తెలిపారు. అక్కడ చిరుతపులి సంచరించినట్లు లేదని పాదముద్రలను బట్టి హైనా సంచరిస్తున్నట్లు నిర్ధారించడం జరిగిందని డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్ తెలిపారు. ప్రజలు భయపడవలసిన అవసరం లేదని అప్రమత్తంగా ఉండాలని రవికుమార్ సూచించారు.

ఉపకారవేతనాలకు 15లోగా దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్

ఎస్సి విద్యార్థులు ఉపకార వేతనాల 2022-23 సంవత్సరంకు పునరుద్దరణ, నూతనంగా ఉపకార వేతనాలకై ఈ నెల 15 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి గురువారం తెలిపారు. ఎస్సి విద్యార్థులు ఎవరు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం దరఖాస్తు చేసుకొనుటకు మరో అవకాశం కల్పిస్తూ ఈ నెల 15 వరకు దరఖాస్తు చేసుకొనుటకు మరో అవకాశం కల్పించిందన్నారు. అర్హత గల విద్యార్థిని, విద్యార్థులు, వెబ్ సైట్ నందు స్కాలర్ షిప్‌కై దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. అదేవిధంగా సంబంధిత ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం, ప్రధానాచార్యులు తమ కళాశాలనందు అర్హత గల విద్యార్థులందరిని పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

ఇన్సూరెన్స్ చెక్ అందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రానికి చెందిన ఈరప్ప కృష్ణా కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక శాసనసభా ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు. ప్రతీ కార్యకర్తను కుటుంబ సభ్యులుగా పరిగణిస్తుందన్నారు. మృతుని కుటుంబానికి తాను, తన పార్టీ ఎల్లప్పుడూ తోడుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతురాజు రమణ, మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, డిసిసి నాయకులు యాదగిరి యాదవ్ ,ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి, ఫిషేర్మన్ మండల అధ్యక్షుడు సుధాకర్, సంకాపూర్ ఉపసర్పంచి కేశవులు, అజయ్ గౌడ్, శివునూర్ పట్టణ అధ్యక్షుడు పాషా, శంకర్ నాయక్ , నవీన్, రఫిక్, కుమార్, స్వామి, మల్లయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే సమ్మె యధాతదం

జీవోలివ్వకపోతే 5 నుంచి రేషన్ బంద్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మే 22న రాష్ట్ర సివిల్ సప్లయి శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఇచ్చిన హామీ మేరకు సమస్యల్ని పరిష్కరించకపోతే సమ్మె యధాతదంగా కొనసాగిస్తామని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసీ చైర్మన్ నాయకోటి రాజు, జిల్లా నాయకులు మురళీ తెలిపారు. ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రేషన్ డీలర్ల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్ల సంక్షేమ జాయింట్ యాక్షన్ కమిటీ సమ్మెలోకి వెళ్లామని మంత్రి గంగుల కమలాకర్‌కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఆ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు జేఏసీ ప్రతినిధులతో మే 22న చర్చలు జరిపి డీలర్ల సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్యల్లో ఒక్కటి మినహా అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ నెల 4 వరకు ఇచ్చిన హామీలపై సర్క్యులర్లు, జీవోలు జారీ చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి ఏలాంటి స్పష్టత రాకపోతే జూన్ 5 నుంచి రేషన్ సరుకుల పంపిణీని బంద్ చేస్తామని తెలిపారు.

టూ లేట్ బోర్డ్‌ల పరిస్థితి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలది

ఎనగుర్తిలో నూతన బీఆర్ఎస్ పార్టీ కమిటీలు

ఐక్యతతో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తాం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

మెదక్ ఎంపీ ఆదేశానుసారం అక్బర్‌పేట భూంపల్లి మండలం లోని ఎనగుర్తి గ్రామంలో గురువారం నూతనంగా బీఆర్ఎస్ పార్టీ యూత్, సోషల్ మీడియా, విద్యార్థి విభాగం కమిటీలను వేశారు. ఈ కమిటీల్లో యూత్ అధ్యక్షుడిగా సిగ్రం రాజు, సోషల్ మీడియా అధ్యక్షుడు కొయ్యడ అనిల్ గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా చిన్న ముత్యాల రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దుబ్బాక బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి పాపని సురేష్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు శంకరయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో దుబ్బాకలో ప్రతి పక్ష పార్టీలకు 'టూ లేట్' 'బోర్డ్‌లు తగిలించుకునే పరిస్థితి రానుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఎనగుర్తి గ్రామం నుంచి ఐక్యతగా పని చేసి అత్యధిక మెజార్టీతో సత్తా చాటడం ఖాయమన్నారు. తిరిగి దుబ్బాకలో బీఆర్ఎస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు దమ్మగౌని ప్రశాంత్ గౌడ్, జులూరి అరవింద్, వడాల రాజు, గ్రామ స్థానిక సర్పంచ్ గుండా శంకర్, ఉప సర్పంచ్ స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరాజ్, మాజీ సర్పంచ్ లింభాద్రి గౌడ్, ముక్క వెంకటపతి, కమటం లక్ష్మి నారాయణ కమటం వెంకటస్వామి, లింగం షాబుద్దిన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ జన్మదిన వేడుకలు





నవ తెలంగాణ-నర్సాపూర్

ఎంపీపీలపోరం మెదక్ జిల్లా అధ్యక్షులు. శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ జన్మదిన వేడుకలను. గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కల్లూరి హరికృష్ణ స్వగ్రామమైన ఏదులాపూర్ గ్రామంలోని హరికృష్ణ నివాసం వద్ద ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, హరికృష్ణ అభిమానుల మధ్య ఎంపీపీ హరికృష్ణ కేక్ కట్ చేసి .తన జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపీపీ హరికృష్ణకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి .మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ప్రజా ప్రతినిధులు. హరికృష్ణ అభిమానులు ఏదులాపూర్ గ్రామానికి భారీగా తరలివచ్చి ఎంపీపీ హరికృష్ణకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మండల కేంద్రమైన శివంపేటలో మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఎంపీపీ హరికృష్ణ చేత కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హరికృష్ణ భారీ ర్యాలీగా స్వగ్రామమైన ఎద్దులాపూర్ గ్రామానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంతరావు, సర్పంచుల పోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ ,శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు : హాజరైన ఎమ్మెల్సీ యాదవరెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి రాజమౌళి, శివ్వంపేట జడ్‌పీటీసి పబ్బ మహేష్‌గుప్త, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లపల్లి బాబుల్‌రెడ్డిలు హజరయ్యారు. తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ పరిధిలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, ప్రజలు తరలివచ్చి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో దామరంచ గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగేపల్లి గోపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాట్ మల్లేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ జిల్లా ఉపాధ్యక్షుడు అంగడి పేట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపి మాట్లాడుతూ గౌడ కులస్తుల బలోపేతం కోసం ఎన్నో పోరాటాలు చేసి హక్కులను కాపాడారన్నారు ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు చెంది నరసింహులు, బూత్ అధ్యక్షుడు శేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

ఆర్డీవో వి శ్రీనివాసులు



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని నర్సాపూర్ నూతన ఆర్డీవో శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల పోడు భూముల శాశ్వత సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల పట్టాలను త్వరలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలకు సంబంధించిన భూముల పరిష్కారానికి జాయింట్ సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి సమస్యను పూర్తిగా తొలగిస్తామన్నారు. నర్సాపూర్ పట్టణ పరిధిలో ఎంతో విలువైన ప్రభుత్వ భూములు ఉన్నాయని అవి కబ్జాకు గురి కాకుండా పరిరక్షించడం జరుగుతుందన్నారు. భూముల చుట్టూ బౌండరీలు ఏర్పాటుచేసి బ్లూ కలర్ బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.

నర్సంపల్లి పెద్ద తాండాలో బీఆర్ఎస్ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-నార్సింగి : మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నార్సింగి మండలంలో బీఆర్ఎస్ పార్టీ కమిటీల ఎన్నిక ప్రక్రియ కొన సాగుతుంది. ఈ సందర్భంగా నార్సింగి మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు అధ్యక్షతన, తాండా సర్పంచ్ క్షత్రియ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషా నాయక్, సహకార సంఘం డైరెక్టర్ తౌర్యా నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని నర్సంపల్లి పెద్ద తాండాలో పలు కమిటీల నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుని నేనావత్ గణేష్, రైతు కమిటీ అధ్యక్షునిగా చంద్రయ్య, ఎస్టీ కమిటీ అధ్యక్షునిగా లక్కు, యూత్ కమిటీ అధ్యక్షునిగా నేనావత్ సుభాష్, ఉపాధ్యక్షునిగా నేనావత్ నవీన్, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా మాలోత్ పిక్లి, ఉపాధ్యక్షురాలుగా గుగులోత్ గౌరిలను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా బాబు, నాయకులు మాట్లాడుతూ ఎంపీ ఆదేశాల మేరకు, పార్టీ బలోపేతానికి కమిటీల ఎన్నిక జరిగిందని, పార్టీ ఎదుగుదలకు ప్రతి నాయకుడు, కార్యకర్త పాటు పడాలన్నారు. ఈ రోజు ఎన్నికయిన కమిటీలు సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుని వెళ్ళాలని, ఏమైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దుబ్బాక నియోజక వర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు.

వార్డు మెంబర్‌కు జెడ్పీటీసీ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నార్సింగి

గత నెలలో రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి తిరిగి వచ్చిన నర్సంపల్లి గ్రామ వార్డు సభ్యుడు కాత్రియాల నాగరాజును జెడ్పీటిసి బాణాపురం కృష్ణా రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి నాగరాజును ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రతి కార్యకర్త బాగోగులు చూసుకోవడం తన విధి అని, ప్రతి కార్యకర్త కు అండగా ఉంటానని హామీనిచ్చారు. కృష్ణా రెడ్డితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, నర్సంపల్లి గ్రామ సర్పంచ్ భారతమ్మ సత్యం, నార్సింగి ఉప సర్పంచ్ కాలేరు యోగి, నర్సంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు లాలం, పార్టీ సీనియర్ నాయకుడు ఫకీర్ పటేల్, ఆరిఫ్, కిషన్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండల రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షునిగా అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన సూర్య రాజా గౌడ్‌ను నియమించడం సరైనదేనని మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప తెలిపారు. ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు అవకాశాన్ని కల్పించడం సరైనదేనన్నారు. పార్టీలో కలిసి పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పనిచేసినప్పుడు పార్టీతో పాటు పార్టీలోని ప్రతి కార్యకర్త కూడా ముందుకు పోతారన్నారు.

హరీష్ రావు పుట్టినరోజు పాట సిడి ఆవిష్కరణ



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రజల మనిషి, అందరి అభిమాన నాయకుడు, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు 50వ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన పాట సీడీని మంత్రి హరీశ్ రావు గురువారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షులు లక్కరసు ప్రభాకర్ వర్మ , సిడి రూపకర్త జిల్లా యువజన సంఘం అధ్యక్షులు ఎరువ బాలకృష్ణ వర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, ప్రభాకర్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

సతీష్ అన్న అభిమాన సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అభిమాన సంఘం అధ్యక్షుడు మార్క అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి చేతుల మీదుగా మండల కన్వీనర్‌గా వజ్జపల్లి శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే కో కన్వీనర్‌గా తోట రాజ్‌కుమార్, కో ఆర్డినేటర్‌గా వెంకటస్వామి, కార్యదర్శిగా వెంకటేష్, ప్రోగ్రాం కన్వీనర్‌గా గుగ్గిళ్ళ కార్తిక్, ఆర్గనైజర్‌గా భాస్కర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ఎమ్మెల్యే హుస్నాబాద్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు చెరవేసేందుకు సిద్దంగా ఉంటామన్నారు. అలాగే పలు గ్రామాలలో నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో లేని రైతు ఆగ్రో సేవ కేంద్రం

ఆగ్రో సేవా కేంద్రం మూసి ఉండడంతో ఇబ్బందులు పడుతున్న రైతులు



నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండలంలో ఒకే ఒక్క రైతు ఆగ్రో సేవా కేంద్రం ఉంది. కేంద్రంలో రైతు ఆగ్రో సేవ కేంద్రం ఉన్నా ఏమీ ప్రయోజనం లేకుండా పోతోందని రైతులు మండిపడుతున్నారు. విత్తనాలు వేసే సమయంలోనే రైతు కేంద్రం మూసి ఉండడంపై పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి చెందిన పలువురు రైతులు ఆగ్రో సేవా కేంద్రానికి వచ్చి మూసి ఉండడంతో తిరిగి వెళ్లిపోయారు. ఈ ఆగ్రో సేవా కేంద్రంలో ఎప్పుడు ఏ విత్తనాలు సరిగ్గా దొరకవని ప్రైవేటుకు సంబంధించిన మందులు మాత్రమే దొరుకుతాయని, అధికారులు పట్టించుకోరని పలువురు రైతులు మండిపడుతుంన్నారు. సంబంధిత అధికారులయ ఈ సేవా కేంద్రం మూసి ఉన్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఉన్న ఒక్క రైతు ఆగ్రో సేవా కేంద్రం మూసి ఉండడంతో తాముతీవ్ర ఇబ్బందికి గురవుతున్నామని రైతులు మండిపడుతున్నారు. రైతుల జనుము, జీలుగు విత్తనాలు అందుబాటులో ఉండకపోవడంతో చాలామంది ఉన్న ఒక్క రైతు ఆగ్రో సేవ కేంద్రమే కాని, దీనిని పట్టించుకునే నాధుడే లేడని, రైతుల ఘోష పట్టించుకునే వాడే లేడన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతు సేవ కేంద్రం ఎప్పటికీ రైతులకు అందుబాటులో ఉండి రైతులకు విత్తనాలు ఎరువులు అందజేసే విధంగా చూడాలని కోరుతున్నారు.

ప్రజలు కోరుకున్న తెలంగాణ రాలేదు

ఆరు దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చివరికి ప్రజలు కోరుకున్న తెలంగాణను సాధించడంలో విఫలమయింది.

సామాజిక తెలంగాణ, ప్రజాస్వామిక తెలంగాణ, స్వేచ్ఛాయుతమైన తెలంగాణ సాధనలో తెలంగాణ సమాజం దారుణంగా విఫలమైందని చెప్పవచ్చు. పేరేదైనా మెజారిటీ బడుగు బలహీన వర్గాల ప్రజలున్న రాష్ట్రంలో బలవంతులదే రాజ్యమై నియంతృత్వానికి దారి తీసింది. నక్సలైట్ల ఎజెండాతో మొదలైన మలిదశ తెలంగాణ ఉద్యమం కేవలం నాయకస్వామ్యంతో నయా జమీందారీ తనంలోకి జారిపోయింది. భూమికోసం, భుక్తి కోసం తొలి దశలో ఉద్యమం కొనసాగితే, స్థానికులకే హక్కుల కోసం రెండవ దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి నాయకుల అధికారకాంక్షతో నేలకు కూలిపోయింది. దాంతో 1969లో తెలంగాణలో నక్సలైట్ల ప్రాబల్యం పెరిగిపోయి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో అన్నలు చాలా కాలం పాటు నాయకులు అదుపు తప్పకుండా, భూస్వాములు బరి తెగించకుండా అదుపు చేయగలిగారు. కానీ ఆంధ్ర నాయకత్వం నక్సలైట్లను అత్యంత దారుణంగా అణచివేయడంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష మరోసారి తెరమీదకి వచ్చింది.

మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర, తెలంగాణ విద్యావంతుల వేదిక పాత్ర, కెసిఆర్ పాత్ర, తెలంగాణ పౌరుల పాత్ర, టిఆర్ఎస్ పాత్ర చాలా గొప్పదనే చెప్పవచ్చు. సోనియాగాంధీ సంకల్పం వీటన్నింటినీ ఒకే తాటి మీదికి తేవడానికి ఉపయోగపడింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ పాత్ర చాలా ముఖ్యమైనది. ఆమె సంకల్పం లేకపోతే తెలంగాణ సాధ్యమయ్యేదే కాదు.

అయితే తెలంగాణ రాష్ట్ర సాధనలో నిత్యం ప్రజలతో మమేకమైన తెలంగాణ రాజకీయ శక్తులు రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత ప్రజలకు దూరంగా జరిగిపోయి ఒక కోటరీని నిర్మించుకొని కూర్చున్న ఫలితంగా తెలంగాణ ఆశయాలు ఫలించలేకపోయాయి. "ఉద్యమ నాయకులు ఫక్తు రాజకీయ పార్టీ నాయకులుగా మారిపోవడం" తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక విషాదకరమైన అంశం అని చెప్పవచ్చు. అవినీతి, అక్రమాలు, ఆక్రమణలు, ప్రజలపైన స్వారీ చేసే నాయకత్వం అన్ని స్థాయిలో అందిన కాడికి దండుకోవడం తెలంగాణ పరిపాలన వ్యవస్థలో చీకటి అధ్యాయమని చెప్పవచ్చు. స్వయంగా కేసీఆర్ దళిత బంధులో 30% అవినీతి జరుగుతుందని ఇండార్స్మెంట్ చేయడం పరిస్థితి ఎంత విషమించిందో తెలియజెబుతూనే ఉంది.

ఈ పరిస్థితులు మారవలసిన అవసరం ఎంతగానో ఉంది. సాయుధ పోరాటం నుండి నేటి వరకు జరిగిన, జరుగుతున్న పోరాటాలు కేవలం భౌగోళిక తెలంగాణను మాత్రమే సాధించగలిగిందనేది నిస్తూర సత్యం. ఇప్పుడు మనం ప్రజాస్వామ్యకు తెలంగాణను సాధించుకోవడానికి ముందుకు రావలసిన అవసరం ఉంది. ఇప్పుడు కాకపోతే మరెప్పుడు?

మనం కాకపోతే ఇంకెవరు ??



- కె శ్రీనివాసాచారి

అధ్యక్షుడు తూప్రాన్ పరిరక్షణ సమితి (టీపీఎస్)



అదుపుతప్పి ధాన్యం లారీ బోల్తా







నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని తిరుమలాపూర్‌లో దుర్గమ్మ దేవాలయం సమీపంలో గురువారం ఐకేపీ లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలాపూర్ ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని 938 బ్యాగులతో జిల్లా కేంద్రమైన సిద్దిపేట శివ శివాని రైస్ మిల్లుకు వెళుతుండగా లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడిందిజ ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ హరిప్ కాలు విరగడంతో, లారీ అసోసియేషన్ సహకారంతో డ్రైవర్ హరిప్‌ను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఐకెపి అధికారి ఆశ కిషన్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ధాన్యాన్ని వేరే లారీలో సిద్దిపేటకు తరలించారు.

హ్యాండ్ బాల్ క్రీడాకారులకు ఎమ్మెల్యే సన్మానం



నవతెలంగాణ-బెజ్జంకి

సీఎం కప్ హ్యాండ్ బాల్ క్రీడల్లో జిల్లా స్థాయిలో బెజ్జంకి మండల క్రీడాకారులు ద్వితీయ బహుమతి సాధించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద హ్యాండ్ బాల్ క్రీడాకారులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శాలువా కప్పి సన్మానించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి నిర్వహించిన సీఎం కప్ క్రీడలు సత్ఫలితాలిచ్చాయని జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి సాధించడం అభినందనీయమని క్రీడాకారులను అభినందించారు. మండల బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, ఇంచార్జీ ఎంపీడీఓ అంజయ్య,ఎంపీఓ విష్ణు వర్ధన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐటీకి దరఖాస్తుల ఆహ్వానం

- విద్యాధికారి బండి నరసవ్వ



నవతెలంగాణ-దౌల్తాబాద్

పదవ తరగతిలో టెన్ బై టెన్ సాధించిన విద్యార్థిని విద్యార్థులు లకు బాసర త్రిబుల్ ఐటీలో ప్రవేశానికి నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసిందని మండల విద్యాధికారి బండి నరసవ్వ తెలిపారు. ఆరు సంవత్సరాలు ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలకు ఈ నెల 5 నుంచి దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. అదే మాదిరిగా పి హెచ్, ఎన్ సి సి స్పోర్ట్స్ కోటా వారికి జూన్ 24 వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. జూన్ 26వ తేదీన మెరిట్ జాబితాను విడుదల చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చిత్రి రాజవ్వ మల్లయ్య తెలిపారు. గురువారం మండలంలోని వరదరాజు పల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామంలో మూడు రోజులపా టు కొనసాగుతుందని తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించుకుని తమ కంటి చూపును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాధా కిషన్, జనార్దన్ రెడ్డి, స్వామి, మహిపాల్ రెడ్డి, రమేష్, బాలయ్య శ్రీనివాస్, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యదాయక జీవితానికి నడక, పరుగు దోహదం



నవతెలంగాణ-దుబ్బాక

ఆరోగ్యదాయక జీవితానికి నడక, పరుగు ఎంతగానో దోహదపడుతుందని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుంచి మండల పరిధిలోని హబ్సిపూర్ అంబేద్కర్ విగ్రహ కూడలి వరకు 5 కె రన్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ప్రథమంగా గమ్యాన్ని చేరుకున్న విజేతలకు షీల్డ్‌లు అందజేశారు .మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎస్ఐ బత్తుల మహేందర్, పోలీసు సిబ్బంది, పలు పాఠశాలల పిఈటీలు, విద్యార్థులు, యువతి యువకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో సీసీరోడ్డు పనులను వార్డు సభ్యులు మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ కదుల్ల, ఎల్లేశం, అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, మైనారిటీ నాయకులు నజీర్, నాయకులు సూరం ఆంజనేయులు, ఉడుగుల వెంకటేష్, కదుల్ల నరేష్ కొడిమల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను కలిసిన ఆర్డీవో



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో నూతన బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో బెన్ షాలోమ్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపి, హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

బడిబాట కార్యక్రమ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 17 వరకు నిర్వహించే బడిబాట స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ గురించి వివరించారు. సమావేశంలో పోతిరెడ్డిపల్లి,పెద్దరాజుపేట గ్రామాల సర్పంచ్‌లు కత్తుల కృష్ణవేణి, నూనె వెంకటేష్, ఎంపీటీసీ బాలరాజు, మండల విద్యా శాఖ అధికారి మొగుళ్ళ నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆర్. కిష్టయ్య, బి. శ్రీనివాస్ రెడ్డి, పి. రాజయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సీఆర్పీ ఎం.రవీందర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలపై ఆత్మ కమిటీ సమీక్ష



నవతెలంగాణ- గజ్వేల్

జూన్ 2వ తేది నుంచి జరగనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని ఆత్మ కమిటీ ఛైర్మన్ వూడెం కృష్ణారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ సమీకృత భవనంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ ఏడిఏ. బాబు నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రైతు దినోత్సవం కార్యక్రమం గురించి చర్చించారు. ఇందులో భాగంగా ఆత్మ కమిటీ డైరెక్టర్లు వారి వారి పరిధిలోని రైతు వేదికలలో నిర్వహించే ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ సాధించిన ఉపాధ్యాయునికి సన్మానం



నవతెలంగాణ-చేర్యాల: మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి,పెద్దరాజుపేట హైస్కూల్‌లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న బాల భాస్కర్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎకనామిక్స్‌లో పీహెచ్ డీ సాధించడం పట్ల గురువారం రెండు గ్రామాల సర్పంచ్‌లు కత్తుల కృష్ణవేణి, నూనె వెంకటేష్, ఎంపీటీసీ గూడూరు బాలరాజు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఇ. శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి మొగుళ్ళ నర్సింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.కిష్టయ్య, ఉప సర్పంచులు మాధవి, రాములు, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కారులో ఆయిల్ ఇంజన్ నడుస్తుంది

- మండుటెండలో నిండుకుండలా చెరువు
- ఆశీర్వదించండి.... సేవ చేస్తా
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- మంత్రి హరీష్ రావు







నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

బీజేపి డబుల్ ఇంజన్ సర్కార్‌లో ఆయిల్ ఇంజన్ నడుస్తుందని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం నారాయణరావుపేట మండల పరిధిలోని మల్యాల, జక్కాపూర్, గోపులాపూర్, మాటిండ్ల గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మతో కలిసి మంత్రి హరీశ్‌రావు పారంభించారు. ముందుగా మల్యాల గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఫంక్షన్ హాల్, లైబ్రరీ, అంగన్ వాడీ భవనం, స్మశాన వాటిక, ఎస్సీ కాలనీలో ఓహెచ్ఎస్ఆర్, ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆట స్థలం, గ్రామ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మల్యాల గ్రామానికి గ్రామస్తుల సహకారంతో రాష్ట్ర స్థాయి అవార్డు వచ్చిందని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎటు వైపున చూసినా గ్రామ రూపురేఖలు మారిపోయాయని, గల్లీ, గల్లీలో సీసీరోడ్లు వేసుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సీఎం కేసీఆర్ అయ్యాక అవ్వ, తాతల గౌరవం పెరిగిందన్నారు. కాళేశ్వరం నీళ్లతో మండుటెండలలో చెరువులు నిండు కుండలను తలపిస్తున్నాయన్నారు. ఎవ్వరైనా సరే సద్దితిన్న రేవు తలవాలని కోరారు. రూ.200 పింఛన్ రూ.2 వేలు చేశామని, పుట్టబోయే బిడ్డకు న్యూట్రీషన్ కిట్. పుట్టిన బిడ్డకు ఇచ్చేది కేసీఆర్ కిట్. ఇది కేసీఆర్‌కు ప్రజల మీద ఉన్న ప్రేమ అన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మొదటి విడతలో 40-50 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గ్రామంలో ఇటీవల శిక్షణ పొందిన 21 మందికి కుట్టు మిషన్లు త్వరలోనే అందిస్తామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘర్, కర్ణాటకలో 7 గంటలు కరెంటు ఉన్నది. కానీ తెలంగాణలో 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తుందన్నారు. అనంతరం మాటిండ్ల గ్రామంలో విద్యుత్తు సబ్ స్టేషను ప్రారంభించారు. దర్గాకు మెట్లు, శేఖర్ రావుపేటకు ఫంక్షన్ హాల్, రూ.3.80 కోట్లతో జిల్లెల వరకూ రోడ్డు సౌకర్యం, బీసీ కమ్యూనిటీ హాల్, మహిళా మండలి భవనం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న మహారాష్ట్రలోని ఔరంగబాద్, నాందేడ్ ప్రాంతాల్లోని ప్రజలను అడిగితే ఆరు రోజులకు ఒకసారి నల్లాలు వస్తాయి. కానీ మన కేసీఆర్ పుణ్యమా అని నిత్యం ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు వస్తున్నదన్నారు. దేశంలోని 16 రాష్ట్రాలలో బీడీలు చేసే వారికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు రూపాయి కూడా ఇవ్వడం లేదన్నారు. తెలంగాణలో మాత్రం బీడీలు చేసే కార్మికులకు పింఛన్లు ఇస్తున్నదన్నారు. బీజేపీది డబుల్ ఇంజన్ సర్కారు కాదని, ఆయిల్ ఇంజన్ సర్కారని, ఉత్తరప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలో కరెంటు దిక్కులేక వ్యవసాయ పంటలు పండించడం కోసం 20 లక్షల ఆయిల్ ఇంజన్లు నడుస్తున్నాయని మంత్రి హరీశ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, జెడ్పిటిసి కుంభాల లక్ష్మీ, వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, సర్పంచులు దరిపల్లి వజ్రవ్వ, దుర్గం పరశురాములు, కొంగరి నారాయణ, ఎంపిటిసిలు ఆకుల హరీష్, భానుచందర్, స్వప్న ప్రభాకర్, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాలు నిర్వహించాలి

- సిద్దిపేటను ఆదర్శంగా నిలపాలి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిద్దిపేట అర్బన్, రూరల్ మండలాలకు సంబంధించి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషిచేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలపై గురువారం సిద్దిపేట ఎంపీడీవో కార్యాలయంలో రూరల్ అర్బన్ అధికారులు, ప్రజాప్రతినిధులతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అర్బన్, రూరల్ క్లస్టర్లకు సంబంధించి ఇన్చార్జి ఆఫీసర్లను ఇన్చార్జి ప్రజాప్రతినిధులను నియమించారు. అనంతరం సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆయా క్లస్టర్లకు సంబంధించిన ఇన్‌చార్జిలు జన సమీకరణపై సమావేశాలు నిర్వహించి అలంకరణ ఏర్పాట్లు భోజనాలు తదితర కార్యక్రమాలపై చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించి ముందు వరుసలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఏర్పాట్లను అధికారులు ప్రజాప్రతినిధులతో పాటు పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి చూసుకోవాలన్నారు. సమావేశంలో అర్బన్ ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి, రూరల్ ఎంపీపీ శ్రీదేవి చందర్రావు, వైస్ ఎంపీపీ ఎల్లం, రూరల్ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, ఎంపీఓ శ్రీనివాసరావు, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల్ రంగం, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, రూరల్ వైస్ ఎంపీపీ యాదగిరి ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వడగండ్లతో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారమివ్వాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి రెడ్డి మాట్లాడుతూ వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ప్రకటించిన పరిహారం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి ఎకరాకు పది వేలు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి నెల రోజులు గడిచినా ఇప్పటివరకు చెల్లించిన పాపాన పోలేదని తీవ్రంగా ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మిన రైతులకు డబ్బులు జమ కావడం లేదని, త్వరితగతిన రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని కోరారు. ప్రభుత్వం రైతులను నిండా ముంచుతున్నారన్నారు .రైతులు అప్పుల పాలై పెట్టుబడులకు డబ్బులు లేక సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతులకు వారి ఖాతాలలో నష్టపరిహారం డబ్బులు వెంటనే వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్ సాగర్ సర్పంచ్, తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిని శారద, నాయకులు బక్కెల్లి బాలకిషన్, ఆరుట్ల రవీందర్, నూకల శ్రీనివాస్, బి రామ్ రెడ్డి, కుమార్, సార్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్దం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఎంపీడీఓ భాస్కర శర్మ -దుబ్బాక



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని దుబ్బాక ఎంపీడీఓ భాస్కర శర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుండి 22వ తేదీ వరకు పకడ్బందీగా నిర్వహించేందుకు మండలంలోని 30 గ్రామాల్లో సర్పంచులు ,ఎంపీటీసీలు పలు శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పనితీరు చేస్తున్న అభివృద్ధిని చాటి చెప్పడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని, ఈ ఉత్సవాల గురించి అందరికీ అవగాహన కల్పించామని భాస్కర శర్మ తెలిపారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి


ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి - దుబ్బాక



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాల పేరిట వేడుకలు నిర్వహించనుంది. ప్రజలతో మమేకమై దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి ఒక్కరూ కలిసి విజయవంతం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పొందిన లబ్దిదారుల సైతం భాగస్వామ్యం అయ్యేవిధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సీఎం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయయం.

దశాబ్ది ఉత్సవాలు రేపటి తరానికి స్ఫూర్తి నింపాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్ :తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో అద్భుతమైన పథకాలు తీసుకువచ్చి రైతును రాజును చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో ఒక పండుగ వాతావరణం తీసుకురావాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరుతూ గత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణలోని వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని తెలుపుతూ ప్రతి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు జయప్రదం అయ్యేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కువ మంది ప్రజలకు ముడి పడిన అంశం వ్యవసాయమని, జూన్ 3న జరిగే రైతు దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రైతుల కోసం నిర్మించిన రైతు వేదికల వద్ద సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమనికి ఎక్కువ సంఖ్యలో రైతులు హాజరై అందరూ సంఘటితంగా ఉన్నామని సంకేతమివ్వాలన్నారు.

వృద్ధాశ్రమంలో వృద్దులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు మాంకాళ నాగరాణి పుట్టినరోజు సందర్భంగా యశోద చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్దులకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ డిస్టిక్ ఇన్చార్జ్ మాంకాళ నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజి రఘు కూతురు రిషిక పుట్టినరోజు సందర్భంగా పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అల్పాహారం, పోకల సుప్రియ-సతీష్ కుమార్‌ల పుట్టినరోజు సందర్భంగా పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ సోమ వనజ, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షురాలు యాద వాసవి, వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, మాంకాళ సంతోష్, మాంకాళ సుప్రియ, పెద్ది వైకుంఠం, బెజుగాం ఆత్మారాములు, విజయ లక్ష్మి తులసి, సౌమ్య, సత్యలక్ష్మి, రక్షిత్ పాల్గొన్నారు.

నంగునూరు మండల పూసల సంఘం నూతన కార్యవర్గం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో గురువారం పూసల సంఘం భవనంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా గుంటిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మద్దెబోయిన రాజు, కోశాధికారిగా గుంటిపల్లి ఎల్లదాసు, ఉపాధ్యక్షులుగా గుంటిపల్లి నవీన్‌తో పాటు మరికొంతమందిని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా తుపాకుల దుర్గేశం నియామకమయ్యారు. పూసల సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

- మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్ల పూర్తి అయిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పదేళ్ల పండుగకు సిద్ధమైందని దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. జూన్ 2 నుంచి ప్రారంభమై 22 వరకు కొనసాగుతాయని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడానికి ఎంతో దోహదపడతాయన్నారు. రోజువారీగా ప్రతి సంక్షేమ పథకంపై ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఉత్సవాల్లో ప్రజలంతా భాగస్వాములు అయ్యే విధంగా చూడాలని కోరారు. దశాబ్ది ఉత్సవాల్లో సబ్బండ వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మేఘా హాస్పిటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని 13వ వార్డు లో గురువారం నూత నంగా ఏర్పాటు చేసిన మేఘా హాస్పిటల్‌ను స్థానిక కౌన్సిలర్ షహనాజ్ సమీర్‌తో కలిసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ యన్ సి.రాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో వ్యాపార రంగంలో రాణిస్తూ ఉందని, నుతనంగా ఏర్పాటు చేసిన మేఘా హాస్పిటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్స్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, పంబాల అర్చన శివకుమార్, సిద్దిపేట జిల్లా ఐ.వి.ఎఫ్ యోజన అధ్యక్షులు . సంతోష్ గుప్తా,నాయకులు శ్రీను, రాములు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది

- మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట పై 5 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రన్నింగ్‌తో యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తోట మహేష్, రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న, కౌన్సిలర్లు రోజు రమాదేవి రవీందర్, భాగ్యరెడ్డి, శ్రీనివాస్, ప్రత్యూష, వెంకటరమణ, సత్యనారాయణ, లక్ష్మణ్, వైద్యం కిరణ్, వెంకటాద్రి, డాక్టర్ తిరుపతి, కృష్ణమూర్తి, మారుతీ, రవీందర్, కొత్తశ్రీనివాస్, క్రీడాకారులు, రన్నర్స్ దితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాదించవచ్చు



నవతెలంగాణ-నంగునూరు

ఆరోగ్యమే మహాభాగ్యమని, మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని రాజగోపాల్ పేట ఎస్ఐ రాజు గౌడ్ సూచించారు. గురువారం నంగునూరు మండలం ఖాత గ్రామంలో రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 5 కె రన్ కార్యక్రమం ప్రారంభించారు. ఆయా గ్రామాలకు చెందిన వారు ఖాత నుంచి కొండంరాజ్ పల్లి వరకు పరుగెత్తారు. ఈ కార్యక్రమంలో ఖాత సర్పంచ్ చల్ల దశమంతా రెడ్డి, ఉపసర్పంచ్ వాణిప్రసాద్, కొండంరాజ్ పల్లికి యూత్ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం సిద్దిపేట



నవతెలంగాణ-నంగునూరు

దేశానికే ఆదర్శం సిద్దిపేట నియోజకవర్గమని సమన్వయ కర్త నార్లపురం రాంమోహన్, మండల పరిశీలకులు భూక్యా బిక్షపతి నాయక్, అధ్యక్షులు గోవిందారం రవిలు తెలిపారు. గురువారం సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలంలోని ఘనపూర్, ఖాతా, కొండంరాజుపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్వీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికే ఆదర్శం సిద్దిపేట నియోజకవర్గమని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత మంత్రి హరీష్ రావు దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు నారోజు విజయలక్ష్మి బ్రహ్మ చారి,చల్ల దశమంత రెడ్డి, నాయకులు కొరెడ్ల లక్ష్మా రెడ్డి,విజయ్ రెడ్డి,భగవాన్ రెడ్డి,గణేష్, సాయి రెడ్డి, సతీష్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, సంపత్ యాదవ్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఘనపూర్ గ్రామ అధ్యక్షులుగా మన్నె బాబు, ఖాతా గ్రామ అధ్యక్షులుగా నవీన్ కుమార్, కొండంరాజు పల్లి గ్రామ అధ్యక్షులుగా గుల్ల ప్రశాంత్‌తో పాటు 18 మంది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ముస్తాబైన సిద్దిపేట పురపాలక సంఘం



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయం విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబయింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంత్రి హరీశ్ రావు ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడ్డాయి.

రద్దీకి అనుగుణంగా నూతన డీలక్స్ బస్సులు

మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట



పెరుగుతున్న అవసరాలు, ప్రజా సౌకర్యార్థం ప్రయాణీకులను తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేర వేయడంతో పాటు, రద్దీకి అణుగుణంగా నూతన డీలక్స్ సర్వీస్ బస్సులను అందు బాటులోకి తీసుకు వచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్ధిపేట నుంచి సికింద్రాబాదుకు రాకపోకలు సాగించే ప్రయాణీకులు అందరూ అధునాతన బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుని, మరింత సౌకర్యవంతమైన, తక్కువ సమయంలో గమ్యస్థానం చేరుకునే బస్సులో ప్రయాణించాలని డీలక్స్ బస్సులను తీసుకువచ్చినట్లు తెలిపారు. నిత్యం సిద్ధిపేట నుంచి హైదరాబాదు వెళ్లే ప్రయాణీకులకు కరీంనగర్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు బైపాస్ మీదుగా వెళు న్నాయని, అలాగే రాత్రిపూట జేబీఎస్ నుంచి సిద్ధిపేటకు చేరేందుకు నేరుగా సిద్ధిపేటకు బస్సు సర్వీసులు కావాలని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, అధునాతన సౌకర్యాలతో కూడిన పుష్ బ్యాక్ సీట్లతో కూడిన 7 నూతన డీలక్స్ సర్వీస్ బస్సులు ప్రారంభం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సుదర్శన్, సిద్ధిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ కు ఘనంగా సన్మానం

నవ తెలంగాణ- గజ్వేల్



తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ పుట్టినరోజు సందర్భంగా గజ్వేల్ మునిసిపల్ చైర్మన్. రాజమౌళి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరి గింది. వారి వెంట గజ్వేల్ ప్రేజ్ఞపూర్ కౌన్సిలర్స్ పంబాల అర్చన శివ కుమా ర్, బొగ్గుల చందు, తూప్రాన్ కౌన్సిలర్స్ సత్యలింగం, వెంకటేశం, తూప్రాన్ మండల పార్టీ ప్రెసిడెంట్ బాబుల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వధువుకు ఆర్థిక చేయుతనందించిన ఎమ్మెల్యే


నవతెలంగాణ-కోహెడ



మండంలోని సముద్రాల గ్రామానికి చెందిన నూతన వధువు వేల్పుల దీప్తికి తల్లి దండ్రులు లేకపోవడంతో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో రూ.10,116లు, వరుడికి వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ మాట్లాడుతూ వధువు నిరుపేద కుటుంబానికి చెందిందని గుర్తించి చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామ దేవాలయంలో జరుగుతున్న వివాహానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. వధూవరులు సుఖసంతోషాలతో జీవనాన్ని గడపాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, సముద్రాల గ్రామసర్పంచ్ పిల్లి మాధవిరాజయ్య, ఎంపీటీసీ పూల విజయబాలయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ కొల్ల రాంరెడ్డి, బత్తిని తిరుపతిగౌడ్, చాడ శ్రీనివాస్‌రెడ్డి, గుండ తిరుపతి, మండల అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మంద మల్లేశం పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఈరల్ల చిన్న మల్లయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గురువారం సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజూలారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.4 వేలు అందజేశారు. అనంతరం తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గుగులోతు శేఖర్, అప్పీస చిరంజీవి, ఈరల్ల ఉదయ్‌కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన కారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం
మరోముగ్గురికి గాయాలు, ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ దుబ్బాక రూరల్





అతివేగం, అజాగ్రత్తతో ప్రయాణిస్తున్న కారు చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన అక్బరుపెట్ భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. అక్బరుపేట భూంపల్లి ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేట్‌కు చెందిన వారు టీఎస్ 15 ఈఎఫ్ 3590 గల నెంబర్ కారులో బూరుగుపల్లిలోని బంధువుల పెళ్లికి బయలుదేరారు. తిరిగి రామయంపేట్ వస్తుండగా చిట్టాపూర్ గ్రామ శివారుకు రాగానే అతివేగంగా వస్తున్న కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో రామాయంపేట్‌కు చెందిన నర్సింలు భార్య పుష్ప(44) అక్కడికక్కడే దుర్మరణం చెందింది. మృతురాలి భర్తకు తల, ఎడమకాలు గాయమైంది. జెల్లా లక్ష్మికి దవడ, ఛాతీ, రెండు కాళ్ల కు తీవ్ర గాయం కాగా స్థానికులు పోలీసులకు,108 సమాచారం తెలపడంతో సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.పోస్టుమార్ట్ నిమిత్తం మృతదేహాన్ని దుబ్బాక ఏరియా ఆస్పత్రికి తరలించారు.ఈఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు

నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు పంపిణీ















నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గుమ్మల మైసయ్య రాజమణి కుమార్తె మౌనిక వివాహానికి గురువారం జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ సహకారంతో వధువు కుటుంబానికి పుస్తె మట్టలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాల పోచయ్య, జిపి స్వామి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గర్గుల శ్రీనివాస్, దేశెట్టి లింగం, మెట్టు వెంకటేష్, భీమయ్య, మైసయ్య, కరయ్య, పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : ఉప్పల ఫౌండేషన్ సహకారంతో నిరుపేద వధువు కు పుస్తె,మట్టెలు అందజేశామని మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం మండ ల కేంద్రానికి చెందిన చిక్కుడు బాల్ లక్ష్మి ఆంజనే యులు కూతురు లాస్య వివాహానికి పుస్తె,మట్టెలు అందజేశామన్నారు. నిరుపేదలకు సహకారం చేయడంతో ఎంతో సంతోషంగా ఉంటుందని ఉప్పల ఫౌండేషన్,తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాడిపల్లి నర్సింహా రెడ్డి,బక్కోళ్ల హనుమంత రెడ్డి,చిప్ప నర్సింలు,ఆంజనేయులు,మల్లేశం తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-వర్గల్ : మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన అన్నబోయిన మహంకాళి యాదగిరి దంపతుల కుమార్తె శిరీష వివాహం సందర్భంగా టీ ఎస్ ఎన్ సేవ సంస్థ అధ్యక్షుడు తుమ్మ గణేష్ నూతన వదువుకి పుస్తె మట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదలకు సహాయ సహకారాలు అందించడంలో టి ఎస్ ఎన్ సేవ సంస్థ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగ రవి, బాలరాజు, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామనికి చెందిన దాసరి లక్ష్మి ఐలయ్య కూతురు శిరీష వివాహం గురువారం జరుగగా ఆడపడచు వివాహానికి స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు రాచర్ల నరేశ్ తన స్వంత కర్చులతో పుస్తే మెట్టెలను పానుగంటి రాజు, భూమల్ల రాజు, మామిడ్ల యాదయ్య , దాసరి బాల్ నర్సు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి కరుణాకర్ బాలరాజు, తదితులున్నారు.

నవ తెలంగాణ-కొండపాక : మండల పరిధిలోని లకుడారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వధువు మెరుగోజి లక్ష్మీ నరహరి కూతురు భానుప్రియ వివాహానికి స్థానిక సర్పంచి తందూరి కనకవ్వ ఐలయ్యలు పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కానుగుల చంద్రం, మెరుగోజీ కరుణాకర్ చారి,రజక సంఘం మండల గౌరవ అధ్యక్షులు రాచకొండ మహిపాల్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పత్తిరి స్వామి తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ-రాయపోల్ : నిరుపేద ప్రజలను ఆదుకుంటూ కష్టసుఖాలలో ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి అండగా ఉంటారని ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు తుప్పతి ప్రవీణ్ అన్నారు. గురువారం రాయపోల్ మండలంలో ముంగిస్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద వధువుకు పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని ముంగిస్ పల్లి గ్రామానికి చెందిన జోగి ఎల్లమ్మ- పోశయ్య దంపతుల కూతురు మాధవి వివాహానికి ప్రజాహిత ఫౌండేషన్ అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి సహకారంతో పుస్తె మట్టెలు అందజేయడం జరిగిందన్నారు. నిరుపేద ప్రజలకు సేవ చేయడం కోసం ప్రజాహిత ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు తుడుం ప్రశాంత్, గ్రామస్తులు తాటికొండ నవీన్, ప్రజాకాలం రిపోర్టర్ గణేష్, కరుణాకర్ ,శ్రీకాంత్, నవీన్ ,భాస్కర్, బిక్షపతి, రమేష్ , గణేష్, బాలయ్య, చింటూపాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రానికి చెందిన మంగలి పరశురాం కవితల కూతురు వివాహానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ట్రస్టు ద్వారా పుస్తె మట్టేలను మండల అధ్యక్షుడు బక్కన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దాత్రిక మారుతిలు అందజేశారు. ఈ సందర్భంగా బక్కన్నగారి లింగం గౌడ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తెమట్టెలు అందజేయడం చాలా సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, చెరివిరాల శ్రీనివాస్, మంగలి మురళి బండారి రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే మోడల్..సిద్ధిపేట గర్ల్స్ హైస్కూలు మైదానం

మిగులు పనులు పూర్తి చేయాలి : మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట



అంతర్జాతీయ ప్రమాణాలతో ఐదు వరుసల అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్, సింథటిక్ టర్ఫ్ ఏర్పాటై, క్రీడా ప్రాంగణం రూపురేఖలు మారాయని, రాష్ట్రానికే మోడల్ గా సిద్ధిపేట గర్ల్స్ హైస్కూలు మైదానం నిలుస్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల మైదానంలో నిర్మితమవుతున్న ఐదు వరుసల అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్, సింథటిక్ ట్రాక్, గ్రీన్ టర్ఫ్ లపై మంత్రి కలియతిరిగారు. మైదానంలో కార్నర్ ప్లే గ్రౌండ్ సుందరీకరణ పనులను గురువారం సాయంత్రం ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులు, కాంట్రాక్టరును ఆదేశించారు. వాలీ బాల్, ఫుట్ బాల్ ఆడేందుకు వీలుగా రన్నింగ్ ట్రాక్ మధ్యలో గ్రీన్ టర్ఫ్ తయారైందనీ, ట్రాక్ చుట్టూ సిట్టింగ్ గ్యాలరీ ఏర్పాటు, చుక్క నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

డీలర్ల సమస్య పరిష్కరించుకుంటే సమ్మెకు వెళతాం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : జూన్ 5వ తేదీ లోపు రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్లేది ఖాయమని గజ్వేల్ రేషన్ డీలర్ల డివిజన్ అధ్యక్షులు అన్నారు. గురువారం గజ్వేల్‌లో రేషన్ డీలర్స్ అసోసియేషన్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు అజీజ్ అధ్వర్యంలో రేషన్ డీలర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్, వజీర్ ఖాన్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరిస్తామని ఇటీవల మంత్రి గంగుల కమలాకర్ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దాదాపు రెండు వారాలు గడుస్తున్నా, మా సమస్యను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. 5వ తేదీ వరకు ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరిస్తే బాగుంటుందని లేనియెడల సమ్మెకు వెళతామని ముక్తకంఠంతో తెలిపారు. డివిజన్ రేషన్ డీలర్ల ఉపాధ్యక్షులు గుజ్జా వెంకటేశం, లక్ష్మారెడ్డి, మనోజ్,ప్రసాద్,మురళి పాల్గొన్నారు.